ప్రచురణార్హమైన

# భారతదేశ సర్వోన్నత నాయస్థానము
## క్రిమినల్ అప్పిలేట్ అధికార పరిధి
## క్రిమినల్ అప్పిలు సంఖ్య : 466/2017

**జాన్ ఆంథోనీ సామీ @ జాన్ – అపీలుదారు**

**వర్సెస్**

**రాష్ట్ర ప్రతినిధి –ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ –ప్రతివాది**

## తీర్పు

**ఎమ్. ఆర్. షా – న్యాయమూర్తి.**

1. అప్పీలుదారు – ముద్దాయి నెం.1 దాఖలు చేసిన క్రిమినల్ అ ప్పీలు నెం.171/2015 లో మద్రాసు ఉన్నత న్యాయస్థానము వారు తేదీ.22-7-2016 నాడు జారీ చేసిన ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా, ఐపిసి లోని సెక్షన్ 302 మరియు 201 క్రింద శిక్షార్హమైన నేరమునకు ట్రయల్ కోర్టు వారు విధించిన శిక్షను నిర్ధారిస్తూ క్రిమినల్ అ ప్పీలు నెం.171/2015 ను కొట్టివేసిరి. అట్టి తీర్పు వలన అసంతృప్తి చెందిన మొదటి ముద్దాయి ఈ అప్పీలును దాఖలు చేసేను.

2. ఉన్నత న్యాయస్థానము వారు ఆక్షేపిత తీర్పు లోని రెండవ పేరా లో ప్రాసిక్యూషన్ వారి కేసు గూర్చి సవిరముగా తెలిపిరి. ప్రాసిక్యూషన్ వారి కేసు ప్రకారము pw-1 మృతుని తన సొంత టాక్సీ నడుపుటకు డ్రైవరు ఉద్యోగమిచ్చేను. తేదీ.26-6-2006 ఉదయము 6-30 గంటలకు మృతుడు తన భార్యకు చెప్పి ఇంటి నుండి బయలు దేరెను. ఆ తరువాత తిరిగి రాలేదు.

2.1 ఏ-1 కూడా కొంత కాలము టాక్సీ ని నడిపినందున అతనికి మృతుడు తెలుసు. తేదీ.23-5-2006 నాడు ముద్దాయిలందరూ మృతుడు కారు నడుపు లాగున, తరువాత అతనిని నిర్మానుష్య ప్రదేశమునకు తీసుకువెళ్ళి అతనిని చంపివేసి, కారును మరియు అతనికి సంబంధించిన వస్తువులను ఎత్తుకొని పోవలెనని కుట్రచేసిరని అభియోగము, అట్టి కుట్రను అమలుచేయుట కొరకు తేదీ.26-05-2006 నాడు ముద్దాయిలు ఏ- 2 నుండి ఏ- 5 అను వారలు పాల్గొని తీర్ ముట్టి బస్టాప్

లో ఏ - 1 ను కలిసికొని రి. అప్పుడు ఏ-1 మృతునితో మాట్లాడి, ఊ దుమల్ పేటకు టాక్సీ లో వెళ్లవలేనని పిలిచెను. ఈ ప్రకారమే మృతుడు టాక్సీ లో తీరుముట్టి బస్టాప్ కు వచ్చేను. అప్పుడు ఐదుగురు ముద్దాయిలు టాక్సీ లో ఎక్కిరి. టాక్సీ ఊ దుమాల్ పేటకు బయలుదేరెను. టాక్సీ అమ్మపట్టి ఊరు చేరుకోగానే ముద్దాయి మృతునితో ఒక నిర్మానుష్య ప్రాంతంలో కొద్దిసేపు కారును అపమని చెప్పెను. మృతుడు కారును ఆపిన వెంటనే, ఏ-2 మృతుని గొంతు బిగించి చంపుటకు సిద్దపడేను. ఏ-3 మరియు ఏ -4 మృతుని చేతులు తాడుతో కట్టివేయగా , ఏ-5 మృతుని కాళ్ళను తాడుతో కట్టివేసెను. తర్వాత వారు మృతుని కారులోని ముందు సీటుకు వెనుక సీటుకు మధ్య నుంచిరి. ఏ-3 మరియు ఏ-5 మృతుడు అరవకుండా చూచిరి. తర్వాత ఏ-1 కారు నడి పెను. మృతుడు చనిపోయేను. ఐదుగురు ముద్దాయి లు మృతుని శవమును గోతిలో పూడ్చి పెట్టిరి. తదుపరి వారైదుగురు సంఘటనా ప్రదేశమును నుండి కారులో పా రిపోయిరి.

2.2. PW -1 తేదీ 26.6.2006 నాడు మృతునితో ఫోన్ లో మాట్లాడుటకు ప్రయత్నించేను . కానీ ఫోన్ ఆగిపోయినదని తెలుసుకొనేను. అప్పుడు PW -1 మృతుని ఇంటికి వెళ్ళగా మృతుడు తేదీ.26.6.2006 నాడు సుమారు ఉదయం 6-30 గంటల నుండి కనిపించలేదని pw-3, pw-1 తో చెప్పెను. మృతుని గూర్చి వెతికిననూ కనిపించనందున, తేదీ 30-6-2006 నాడు pw -1 పోలీస్ రిపోర్ట్ ఇచ్చెను. అప్పటి నుండి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ pw -11 కేసును ఐపిసి లోని సెక్షన్ 406 క్రింద కేసును క్రైమ్ నెంబరు . 263/2006 గా నమోదు చేసేను. తర్వాత ఎఫ్ ఐ ఆర్ ను సంబంధిత కోర్టుకు పంపించెను. పిమ్మట pw-11 పరిశోధన ప్రారంభించేను. సంబంధిత సాక్షుల వాంగ్మూలమును రికార్డు చేసేను. అయినప్పటికీ విషయము కనిపెట్టలేదనే కారణముతో తేదీ.4-2-2007 నాడు కేసును మూసివేసేను. కేసులో ఇవ్వబడిన ముగింపు నివేదికను మెజి స్ట్రేట్ అనుమతించెను. అయితే తదుపరి ఏ-1 ,pw-22 కు వ్రాసినట్టుగా భావించబడుతున్న లేఖలో ఏ-1 మిగతా ముద్దాయి లతో కలసి కేసుకు సంబంధించిన టాక్సీనీ నడుపుటకు డ్రైవరు (మృతుడు) ను నియమించుకొని, అతనిని చంపి, మృత దేహమును పూడ్చి పెట్టి, టాక్సీనీ తీసుకొని వెళ్లిపోయినట్లు ఒప్పుకోలు చేసినందునను, మరియు అట్టి లేఖ ప్రకారము కారు యొక్క కొన్ని భాగములు ఏ-2 నుండి ఏ-5 ముద్దాయిలు తీసికొనిరని ఒప్పుకోలు చేసినందుననూ, తేదీ.30-12-2007 నాడు pw-22 పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అట్టి లేఖను pw -30 కి అందచేసేను. దాని అధారముగా పరిశోధన మొదలు పెట్టిరి. ఏ-1 వాంగ్మూలము ఆధారముగా కారును దాచిన ప్రదేశము నుండి కారును మరియు శవమును పాతిపెట్టిన ప్రదేశము నుండి శవమును స్వాధీనము చేసుకొనిరి. Pw -30 కేసును ఐపిసి

లోని సెక్షన్ 302 మరియు 396 క్రింద మార్చెను. ఏ–1 ను అరెస్ట్ చేసేను. పరిశోధన జరిగే సమయములో ఏ–1 ఒప్పుకోలు వాంగ్మూలము ద్వారాను, ఏ–1 pw –16 ను గుర్తించినందుననూ, pw –30 ఇంజన్ లేని కారును స్వాధీనము చేసుకొనేను. ఏ–1 ఒప్పుకోలు వాంగ్మూలము ద్వారా కారు ఇంజన్, గేర్ బాక్స్ ను కూడా స్వాధీనము చేసికొని రి. పైన గమనించిన రీతిగా, ఏ–1 చూపించిన స్థలము నుండి మృతదేహమును త్రవ్వి తీసిరి. మృతుని శరీరమునకు పోస్ట్ మార్టేమ్ (శవ పరీక్ష) నిర్వహించబడెను. మృత దేహముపై అనేక గాయములు కనబడెను. పరిశోధన పూర్తి కాగానే pw–30 ముద్దాయి లందరికి వ్యతిరేకముగా చార్జ్ షీట్ దాఖలు చేసేను. కేసు సెషన్స్ కోర్టు వారికి అప్పగించబడెను. ముద్దాయి లు నేరము చేయలేదని విన్నవించుకొనగా ముద్దాయి లందరూ ఐపిసి లోని సెక్షన్ 302 మరియు ఇతర సెక్షన్ ల క్రింద విచారించబడిరి.

2.3 ప్రా సిక్యూషన్ వారు అనేకమంది సాక్షులను విచారించిరి. ఏ–1 యొక్క ఒప్పుకోలు వాంగ్మూలము ఆధారముగా మృతుడు డ్రైవ్ చేసిన కారును పోలీస్ వారు pw –16 నుండి స్వాధీనము చేసికొనినందున pw –16 ను ప్రాముఖ్యమైన సాక్షిగా చెప్పవచ్చును. ప్రాసిక్యూషన్ వారి ఎవిడెన్స్ ముగిసిన తరువాత crpc లోని సెక్షన్ 313 క్రింద ముద్దాయిల వాంగ్మూలము రికార్డు చేయబడెను. ముద్దాయిలు వారిపై గల అభియోగములను ఒప్పుకొనలేదు. ముద్దాయిలు వారి తరపున Dw–1 ను విచారించిరి. ఎవిడెన్స్ ను పరిశీలించిన తరువాత ట్రయల్ కోర్టు వారు ఏ–1 అప్పీలుదారుకు శిక్ష విధించెను. ట్రయల్ కోర్టు వారు విధించిన శిక్షను హై కోర్టు వారి ఆక్షేపిత తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా నిర్ధారించెను. కాబట్టి అప్పీలుదారు–ముద్దాయి నెం.1, ప్రస్తుత అప్పీలును దాఖలు చేసేను.

3. అప్పీలుదారు–ముద్దాయి తరపున న్యాయవాది ఎంఎస్. ఎన్ . ఎస్. నప్పినాయి మరియు స్టేట్ తరపున డా.. జోసెఫ్ అరిస్టాటిల్ ఎస్ న్యాయవాది హాజరైరి.

4. ప్రస్తుత కేసులో ప్రాసెక్యూషన్ కేసు పూర్తిగా పరిస్థితుల పరమైన సాక్ష్యాలపై ఆధారపడినదనియూ, ముద్దాయిని శిక్షించే ముందు గొలుసులోని ప్రతి లింక్కును కఃచ్చితముగా కలుపుచూ తిరుగులేని నిర్ణయముతో ముద్దాయి యొక్క నేరమును నిరూపించుట అనునది నిర్దిష్టమైన చట్టమని ముద్దాయి తరపు న్యాయవాది గట్టిగా వాదించెను.

4.1 మరియు ప్రస్తుత కేసులో చనిపోయిన వ్యక్తి హత్య చేయబడెనని ప్రాసిక్యూషన్ వారు నిరూపించలేకపోయిరనియు, అందువలన శవ పరీక్ష నిర్వహించిన వైద్యుడు మరణ కారణము గూర్చి ఖచ్చితమైన అభిప్రాయము చెప్పలేకపోయెనని న్యాయవాదిగారు వాదించిరి.

4.2 ఒప్పుకోలు వాంగ్మూలము/ ఎక్స్ ట్రా జ్యుడీషియల్ వాంగ్మూలముపై ఆధారపడి ట్రయల్ కోర్టువారు మరియు హై కోర్టువారు శిక్ష విధించిరని, నిర్ణీత ప్రపోజిషన్ చట్టము ప్రకారము ఎక్స్ట్రా జ్యుడీషియల్ కన్ ఫెషన్ అన్నది బలహీనమైన ఎవిడెన్స్ అ నియు, ముద్దాయి యొక్క ఒప్పుకోలు వాంగ్మూలముపై ఆధారపడి స్వాధీనము జరిగిననూ, దొంగ సొత్తు స్వాధీనమునకు మించి, ముద్దాయి హత్య చేసేనని ముద్దాయిపై నేరము మోపలేమని న్యాయవాది వాదించెను.

4.3 ప్రస్తుత కేసులో ఏ -1 చూపించిన స్థలము నుండి మృతదేహమును మరియు ఏ-1 గుర్తించిన pw-16 నుండి ఇంజన్ లేని కారుని, గేర్ బాక్స్ ను స్వాధీనము చేసుకొ న్నంత మాత్రాన అది కేవలము ఒప్పుకోలు వాంగ్మూలము/విషయ వెల్లడి వాంగ్మూలము మూలముగా జరిగినదని నమ్మలేమ నియు, హై కోర్టు చూపించిన కారణములు ప్రాసెక్యూషన్ కేసుకు బలము చేకూర్చననియు వాదించెను .

4.4 ఏ-1 గుర్తించిన ప్రదేశము నుండి మృతదేహమును స్వాధీనము చేసికొనుట గూర్చి న్యాయవాది ఈ విధముగా వాదించిరి. తేదీ 31-12-2007 నాడు ముద్దాయిని అరెస్ట్ చేసిన తర్వాత ఏ-2 స్వయంగా ఒప్పుకోలు వాంగ్మూలము లో శవమును పాతిపెట్టిన స్థలమును గూర్చి పోలీస్ వారికి తెలిపెను. ఏ-2 శవమును పాతిపెట్టిన స్థలమును తెలిపెను. కాబట్టి శవమును పాతిపెట్టిన స్థలముముందుగానే పోలీసులకు తెలుసునని పేర్కొనెను.

4.5 మరియు తేదీ.29-12-2007 నాడు ఎప్పుడైతే pw-22 ఎక్స్ట్రా జ్యుడీషియల్ వాంగ్మూల లేఖను అందుకొనేనో అతడు తేదీ.30-12-2007 నాడు అట్టి లేఖను పోలీస్ వారి కి అందచేసెను. ఆ లేఖలో శవమును పాతిపెట్టిన స్థలమును సూచించెను. తేదీ.29-12-2007 నాడే శవమును పాతిపెట్టిన స్థలము బయలు పర్చబడెను. ఏ-1 , pw-22 కు వ్రాసిన లేఖను బట్టి ఏ-1 ను పోలీస్ వారు 30-12-2007 నాడు అరెస్ట్ చేసిరి. అందును బట్టి ఎక్స్ట్రా జ్యుడీషియల్ కన్ ఫెషన్ లేఖను pw-22 తేదీ.20-12-2007 నాడు అందుకొనెన్నన్నది ఎంత మాత్రము విశ్వాసించలేము. కాబట్టి

క్రింది కోర్టులు కూడా దానిని నమ్మలేదు. హై కోర్టు అట్టి లేఖను తిరస్కరిం  చెను. కాబట్టి మొత్తము పరిశోధన దోషపూరితమనీయు ఆధార యోగ్యము కాదనియు వాదించేను.

4.6 శవమును పాతిపెట్టిన స్థలము ఏ-1 యొక్క ఒప్పుకోలు వాంగ్మూలమును బట్టి కనుగొనలేదని, దానికి ముందే ఏ-2 యొక్క ఒప్పుకోలు మరియు ఎక్స్ట్రా జ్యుడీషియల్  కన్ ఫెషన్ నుండి తెలిసికొనిరని వాదిం  చెను. కాబట్టి ఏ-1 యొక్క ఒప్పుకోలు వాంగ్మూలము వలననే మృతదేహమును కనుగొనిరని తలంచి, ముద్దాయిని శిక్షించుట తగదని వాదించెను.

4.7 ఇంజన్ లేని కారును, గేర్ బాక్స్ ను ఏ-1 గుర్తించుట వలననే స్వాధీనము చేసుకొనిరను విషయానికి వస్తే, పైన తెలిపిన విధముగా హై కోర్టు ,  pw-16 యొక్క ఎవిడెన్స్ పై ఆధారపడెను. అయిననూ, ట్రయల్ కోర్టు  pw-16 యొక్క ఎవిడెన్స్ ను త్రోసిపుచ్చి,  m.o.1, m.o.2, మరియు m.o.3, వరుసగా కారు , ఇంజన్ మరియు గేర్ బాక్స్ స్వాధీన విషయములో అనుమానించేను. Pw-16 ఎవిడెన్స్ ను అనుమతించ్చునప్పుడు ట్రయల్ కోర్టు రికార్డు చేసిన ఎవిడెన్స్ ను పరిశీలించుట/ప్రస్తావించుటలో హై కోర్టు విఫలమైనది.

4.8  pw 17 నుండి కారు ఇంజన్ మరియు గేర్ బాక్స్ స్వాధీనము చేసుకొనుట గూర్చి ఈ విధముగా వాదించేను. దొంగ సొత్తు స్వాధీనము గూర్చి సాక్షులందరు కారు  m.o.1 స్వాధీనమును pw-17 మరియు pw-23 కూడా సమర్థించలేదు. కాబట్టి ఇంజన్ మరియు గేర్ బాక్స్ మరియు కారు స్పీకర్స్ ఒప్పుకోలు వాంగ్మూలము ద్వారానే స్వాధీనము జరిగినదన్నది ఒప్పుకొన తగదు .

4.9  ప్రాసిక్యూషన్ కేసు  సర్ కమ్ స్టాన్షియల్  ఎవిడెన్స్ పైన మాత్రమే ఆధారపడినప్పుడు ముద్దాయికి వ్యతిరేకముగా తీవ్రమైన ఆరోపణలు రుజువు చేయునప్పుడు ప్రతిఒక్కటి వివరణాత్మకముగా నమ్మదగినది కాదనియు, అట్టి ఆరోపణలు నిరూపించుటకు సరిపోదనీయు ముద్దాయి నేరమును సహేతుకమైన సందేహమును అధిగమించి లేక కేసులోని ప్రతి లింకును జోడించి ప్రాసిక్యూషన్ వారు శిక్షను విధించవలేననీ  , కానీ, ప్రాసెక్యూషన్ వారు అట్లు చేయుటలో విఫలమైనారనియు వాదించెను.

4.10 ముద్దాయి – అప్పీలు దారు తరపు న్యాయ వాది వాదిస్తూ ఏ–1 ఇప్పటికే అతను చేయని నేరానికి 15 సంవత్సరములు జైలు శిక్షను అనుభవించెననియు కాబట్టి ప్రస్తుత అప్పీలును అనుమతించి ముద్దాయి ని విడుదల చేయవలెనని అభ్యర్ధించేను.

5 స్టేట్ తరపున హాజరైన న్యాయవాది ప్రస్తుత అప్పీలును వ్యతిరేకిస్తూ మృతదేహము గల ప్రదేశము ఏ–1 గుర్తించిన తరువాతనే త్రవ్వబడినదనియూ , ఏ–1 మృతదేహము గల ప్రదేశమును గుర్తించిన విషయము ప్రాసెక్యూషన్ వారు నిరూపించిరనీయు మానవ శాస్త్ర (ఆంత పాలజీ) నిపునుడి ఎవిడెన్స్ ను ఒప్పుకొనిరనియూ మరియు ఏ–1 యొక్క ఒప్పుకోలు వాంగ్మూలము వలననే దొంగిలించబడిన కారును కూడా స్వాధీనము చేసికొనిరనియు ఏ–1 యొక్క ఒప్పుకోలు వాంగ్మూలము వలననే PW–1 ఆధీనములో ఉన్న ఇంజన్ గేర్ బాక్స్ దొరికినవనియు కారు యొక్క కొన్ని భాగములను ఏ–1 అమ్ముకోనేనని pw–17 తెలిపేననియు , పైన తెలిపిన క్లిష్ట మైన పరిస్థితుల గూర్చి ముద్దాయి సిఆర్ పి సి సెక్షన్ 313 క్రింద అతని తదుపరి వాంగ్మూలములో అసలు వివరించలేదనియు DW–1 యొక్క వాంగ్మూలమును కోర్టులు తిరస్కరించిరనీయు అందువలన క్రింది కోర్టులు ముద్దాయి కి ఐపి1సి సెక్షన్ 302 మరియు ఇతర సెక్షన్ల క్రింద శిక్ష విధించుటలో ఎటువంటి పొరపాటు చేయలేదని గట్టిగా వాదించెను.

5.1 పైన తెల్పిన విషయాలను బట్టి ప్రస్తుత అప్పీలును కొట్టివేయ ప్రార్ధన .

6. ముద్దాయి తరపున మరియు స్టేట్ తరపున హాజరైన న్యాయవాదుల వాదనలు విన్నాము. ట్రయల్ కోర్టు మరియు హై కోర్టు అప్పీలుదారు ముద్దాయి నెం.1 ఐపినసి లోని సెక్షన్ 302 మరియు 201 క్రింద శిక్షార్హుడని తీర్మానించి రికార్డు చేసిన పరిశీలనలు మేము గమనించితిమి.

6.1 అప్పీలు దారు–ముద్దాయి నెం.1 యొక్క కేసు పరంగా , అతని ఒప్పుకోలు వాంగ్మూలము ఆధారముగా శిక్షించబడేను. కాబట్టి సర్కంస్టాన్స్ ఎవిడెన్స్ కేసులో గొలుసు కట్టులోని మొత్తము సంఘటనలు నిరూపించబడి, స్థిరపరచబడితే తప్ప ముద్దాయి ఒప్పుకోలు వాంగ్మూలము ఆధారముగా అతడు శిక్షింపబడరాదు. అయిననూ ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు జారీ చేసిన తీర్పు(లు) మరియు ఉత్తర్వు(లు) లో అప్పీలు దారు ఒప్పుకోలు వాంగ్మూలము ఆధారముగా శిక్షింపబడునని చెప్పరాదు. ప్రస్తుత కేసులో ముద్దాయి తాను నేరము చేసెనని ఒప్పుకొనలేదన్న సంగతి పై కోర్టు

ఆధారపడెను. ముద్దాయి నెం.1 pw-22 కు లేఖ వ్రాసేనాను విషయాన్ని హైకోర్టు తదుపరి ఎవిడెన్స్గా భావించి, దానిని విశ్వసించలేదనియూ, అది నిరుపించబడ లేదన్నది గమనర్హము, కాబట్టి అట్టి లేఖకు సంబంధించి హైకోర్టు ఎక్కువ ప్రాముఖ్యతనీయలేదు. కాబట్టి అప్పీలుదారు-ముద్దాయి నెం.1యొక్క లేఖలోని ఒప్పుకోలు వాంగ్మూలముపై ఆధారపడి శిక్షంపబడెనని చెప్పలేము.

6.2 అయినప్పటికీ తేదీ 30.12.2001 నాడు పోలీసు వారికి అందిన సమాచార లేఖ ద్వారానే ఈ కేసు పునః ప్రారంభించబడెను. దానికి ముందు తేదీ 4.2.2007 నాడు కేసును కనిపెట్టలేమని మూసివేసిరి. దాని తర్వాత అసలైన పరిశోధనను pw-30 ప్రారంభించేను. తదుపరి , పరిశోధన సమయములో A-1 మృతుని యొక్క శవమును పాతిపెట్టిన ప్రదేశమును తెలిపేను. A-1 గుర్తించిన ప్రదేశము నుండి శవమును త్రవ్వితీసిరి. ముద్దాయి చూపిన ప్రదేశము నుండి శవమును వెలికి తీసిరి. కాబట్టి ముద్దాయికి శవమును పాతి పెట్టిన స్థలము గూర్చి పూర్తిగా తెలియునని చెప్పవచ్చును. తర్వాత సూపర్ ఇంపోజ్ పరీక్ష నిర్వహించబడెను. ఎముకలు , పుర్రె పై DNA పరీక్ష నిర్వహించిన పిదప మృతదేహము మృతునిదేనని నిరూపించబడెను. ముద్దాయిA-1 ను శిక్షించుటకు ఇదే అతనికి వ్యతిరేకముగా నున్న మొట్టమొదటి బలమైన కారణము.

6.3 తదుపరి , మృతుడు ఆ సమయములో డ్రైవ్ చేసిన కారును కూడా ముద్దాయి చెప్పిన మీదట pw-16 నుండి స్వాధీనపర్చుకొనిరి, మృతుడు ఆ ప్రాంతము నుండి డ్రైవ్ చేసిన కారును ముద్దాయి-నెం.1 ఇచ్చిన సమాచారమును బట్టి అట్టి కారును స్వాధీన పర్చుకొనిరి. ప్రాసిక్యూషన్ వారు pw-18ను విచారించి , దొంగిలింపబడిన కారు అప్పీలుదారు-ముద్దాయి నెం.1 pw-16 కు అమ్మేనని తెలిసికొని దీనిలో విజయము సాధించిరి. ఇది అప్పీలుదారు-ముద్దాయి నెం.1 కు వ్యతిరేకమైన రెండవ బలమైన కారణము.

6.4 తదుపరి ఇంజన్ మరియు గేర్ బాక్స్ ను అప్పీలుదారు-ముద్దాయి నెం.1 pw-17కు అమ్మినట్లుగా నిరుపించి , pw-17 నుండి స్వాధీనము చేసికొనుట ద్వారా ప్రాసిక్యూషన్ వారు విజయము సాధించిరి. A-1 ఒప్పుకోలు వాంగ్మూలము ద్వారా దొంగిలించబడిన ఇంజన్ మరియు గేర్ బాక్స్ ను pw-17 యొక్క ఆధీనము నుండి స్వాధీన పర్చుకొనిరి. తదుపరి pw-17 ధోరణి మార్చుకొన్ననూ, ఇంజన్ మరియు గేర్ బాక్స్ ను A-1 యొక్క ఒప్పకోలు వాంగ్మూలము ద్వారానే స్వాధీన పర్చుకొనిన విషయము పోలీసు సాక్షి pw-30 ను విచారించుట ద్వారా ప్రాసీక్యూషన్ వారు

నిరూపించిరి. పై విషయములో pw-30ను నమ్మకపోవుటకు మాకు కారణము కనిపించుట లేదు. ఇది అప్పీలుదారు-ముద్దాయికి ఎదురైన మరొక వ్యతిరేక పరిస్థితి. కబట్టి పైన తెలిపిన బలమైన పరిస్థితుల ఆధారముగా ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు ముద్దాయి —అప్పీలుదారునికి IPC లోని సెక్షన్ 302 మరియు 301 కింద శిక్ష విధించగా భారత రాజ్యాంగములోని ఆర్టికల్ (అధికారణము) 136 కింద గల అధికారము చొప్పున అట్టి తీర్పులో జోక్యము చేసి కొనుటకు మాకు కారణము కనిపించుట లేదు.

6.5 మృతుడు చనిపోయెనని ప్రాసిక్యూషన్ వారు నిరూపించలేక పోయిరనియూ పోస్ట్ మార్టం నివేదికలో మరణ కారణము నిర్ధారించలేకపోయిరనియూ అప్పీలు దారు తరపు న్యాయవాది వాదించెను. కానీ , మృతదేహము పాతి పెట్టబడిన కొన్ని నెలల తరువాత బయటకు తీసినందున మృతుని చావు హత్య వలనే సంభవించేనని ప్రాసిక్యూషన్ వారు నిరూపించలేకపోవచ్చు. అయిననూ, అదే సమయములో మిగితా పరిస్థితులను ప్రాసిక్యూషన్ వారు నిర్ధారించి ,మృతుడు హత్య చేయబడెననీ, అతని కారును అప్పీలుదారు-ముద్దాయి నెం.1 దొంగిలించి , తీసుకుపోయేనని నిరూపించిరని హైకోర్టు వారు చక్కగా పరిశీలించిరి.

7. పైన తెల్పిన సంగతులు , పరిస్థితులను పరిగణించిన ట్రయల్ కోర్టు , వారు జారీ చేసిన తీర్పు ద్వారా అప్పీలుదారు-ముద్దాయి నెం.1 కు IPC సెక్షన్ 302 మరియు 201 కింద విధించిన శిక్షను హైకోర్టు నిర్ధారించుటలో ఎటువంటి పొరపాటు చేయలేదని మాకు పూర్తి సంతృప్తి కలదు.

7.1 పైన తెల్పిన కారణాల దృష్ట్యా , ఈ కేసులో ఈ కోర్టువారి జోక్యము అవసరము లేదు. అప్పీలు కొట్టివేయదగినది. ఆ ప్రకారమే కొట్టి వేయబడెను.

...న్యాయమూర్తి.
(ఎమ్.ఆర్.షా )

న్యూ డిల్లీ ; ... న్యాయమూర్తి.
జనవరి 19, 2023 [సి .టి.రవికుమార్]